రాగం : తాళం : గానం :

రచన : యం. సి. వి. శశిధర్ సంగీతం : కె. రామాచారి

# 23. పువ్వులతోట

ప॥ పువ్వులతోట - అదిగదిగో - నవ్వుల బాట
ఇదిగిదిగో - అడుగులు కలిపీ వడివడిగా సాగేము
బాలల చాచా - అదిగదిగో
దీవెన లిచ్చే ఇదిగిదిగో
అందరు కలిపీ వేడుకగా ఆడేము
బాలల మాట ఊరించు తేనెల మూట
పాడిన పాట పలకాలి అందరినోట ॥ పువ్వులతోట ॥

చ॥1 ట్వింకిల్ ట్వింకిల్ చెప్పేస్తాం
బాబా బ్లాక్ షీప్ పట్టేస్తాం
బద్ధకానికే దుమ్మాకొట్టి అబద్ధానికే టాటా చెప్పి
బడికీ గుడికీ అర్థం చెబుతాం
అందరి మనసులు గెలిచేస్తాం ॥ పువ్వులతోట ॥

చ॥2 స్నేహం చేయగ ముందుంటాం
ప్రేమను పంచగ పదమంటాం
శాంతిదూతకు సలాము కొట్టి
సంబరానికే పట్టం కట్టి
జవాను కిసాను సైంటిస్ట్ లౌతాం
జాతికి వెలుగును పంచేస్తాం ॥ ॥ పువ్వులతోట ॥